


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 08 ఫిబ్రవరి 2026

పేజీలు 8


## శ్రీశైలం మల్లన్న దర్శనానికి

# వేళాయే..

- శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు
- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు
- ఉచితదర్శనం,శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనానికి వేరువేరు క్యూలైన్లు
- శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైను
- అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు.. కేవలం మనమిత్ర వాట్సప్,ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటు
- శీఘ్రదర్శనం టికెట్లు ఆన్‌లైన్‌తో పాటు కరెంట్ బుకింగ్‌లో కూడా పొందే అవకాశం





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఈనెల8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వివిధ విస్తృత ఏర్పాట్లు చేశారు.ముఖ్యంగా భక్తులందరికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అయిదు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉచిత దర్శనం క్యూలైన్,శీఘ్రదర్శన క్యూలైన్, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదే విధంగా వృద్ధులు, చంటిపిల్లల తల్లులు,దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది. శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయబడింది.కాగా అతిశీఘ్ర దర్శనం(రుసుము 500/-లు) టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచడమైనది.ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను కరెంట్ బుకింగ్ ద్వారా పొందే అవకాశం లేదు.బ్రహ్మోత్సవ సమయంలో అతిశీఘ్రదర్శనం టికెట్టుదారులకు కూడా కేవలం అలంకారదర్శనం మాత్రమే కల్పించబడుతుంది.శీఘ్రదర్శనం (రుసుము 200/-)టికెట్లను ఆన్‌లైన్‌తో పాటు,కరెంట్ బుకింగ్ ద్వారా పొందే సౌలభ్యం కల్పించబడింది. మిగతా 2లో

## పెంచిన ట్రేడ్ లైసెన్స్‌ల పై

# తొలగని భయాందోళన

- పాత పద్ధతిలోనే ట్రేడ్ లైసెన్స్‌లు వసూలు చేయాలన్న మంత్రి టీజీ.భరత్
- వీలుకాదంటున్న మున్సిపల్ అధికారులు




కర్నూలు నగరపాలక కార్పొరేషన్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగర పరిధిలోని మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా పెంచిన ట్రేడ్ లైసెన్స్‌లతో వ్యాపారులలో భయాందోళన తొలగడం లేదు. ఇష్టానుసారంగా పెంచిన ట్రైడ్ లైసెన్సులు అనే శీర్షిక నేటి దినపత్రిక సూర్యలో శనివారం ప్రచురిత మైంది. దీనిపైన స్పందించిన మంత్రి టీజీ భరత్ శుక్రవారం రాత్రి జరిగిన సమీక్ష సమావేశంలో పాత పద్ధతిలోనే ట్రేడ్ లైసెన్స్‌లు వసూలు చేయాలని సూచించారు. అయితే మున్సిపల్ అధికారులు మాత్రం అది వీలు కాని పని అని చెబుతున్నారు. ప్రస్తుతం కౌన్సిల్ సమావేశం జరిగే అవకాశం లేని కారణంగా తగ్గించాల్సిన అధికారం మున్సిపల్ అధికారులకు లేదని కేవలం కలెక్టర్‌కు మాత్రమే ఉందని, కలెక్టర్ ఆమోదిస్తేనే ట్రేడ్ లైసెన్స్‌లు పాత పద్దతిలో వసూలు చేస్తామని కరాఖండిగా చెబుతున్నారు. అయితే ఇప్పటివరకు వసూలు చేసిన డబ్బులను ఏం చేస్తారోనని, తమకు తిరిగి ఇస్తారో లేదోనని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది డిమాండ్ నోటీసులు ఇచ్చిన వెంటనే కొంతమంది దగ్గర డబ్బు వసూలు చేసి కార్పొరేషన్‌కు కట్టించారా లేదా అన్న ది తెలియాల్సి ఉంది. నగర పరిధిలో 11,800ట్రేడ్ లైసెన్స్‌లు ఉండగా గతంలో రూ.1కోటి60 లక్షలు మాత్రం వసూలు కావాల్సి ఉండగా చేసేవారు.అయితే కొన్ని మొండి బకాయిలు కూడా ఉన్నాయి. మిగతా 2లో

# అపరిశుభ్రంగా మారిన శ్రీ విష్ణు నందీశ్వర కోనేరు

- శ్రీ విష్ణు నందీశ్వర కోనేరు దుస్థితి ఇదే..!
- కోనేరు ప్రక్షాళన చేసేవారు లేరా..?
- మహా శివరాత్రి పర్వదినానికైనా కోనేరు శుభ్రంగా ఉంచుతారా..!

**కర్నూలు కల్చరర్,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా బండి ఆత్మకూరు మండలంలో ప్రసిద్దిగాంచిన నవ నందుల్లో ప్రధాన నందిఅయిన విష్ణు నందీశ్వర క్షేత్రం (కృష్ణ నంది) అతిపురాతన క్షేత్రంగా నిలిచింది.కృష్ణ నంది నల్లమల అటవీ ప్రాంతంలో ఉంది. అయితే అంత మిగతా 2లో



ఫోటోస్ బై.. ఆంజనేయులు, ఫోటోగ్రాఫర్

అపరిశుభ్రంగా ఉన్న కోనేరు

## అమ్మా..అమ్మోరు తల్లి

# చల్లంగా చూడమ్మా..

- ఘనంగా ముల్లోకాలు ఏలే అమ్మోరు జాతర
- రమణీయంగా శ్రీ రేణుకా యల్లమ్మ రథోత్సవం
- రథోత్సవంలో పాల్గొన్న పార్టీల నాయకులు,భక్తులు,ప్రజలు

2లో



కన్నుల పండుగగా అమ్మవారి రథోత్సవం

## కల్లూరు సమస్యల పరిష్కారానికి

# ప్రాధాన్యం ఇవ్వండి

- 340సి రహదారి విస్తరణ ఎప్పుడు పూర్తి చేస్తారు..
- తాగునీరు,వీధిదీపాలు,పార్కులు అభివృద్ధి చేయండి
- మున్సిపల్ అధికారుల పై మండిపడ్డ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

సూర్య www.suryaa.com



# శ్రీశైలం మల్లన్న దర్శనానికి వేళాయే..

(మొదటి పేజీ తరువాయి)

అతిశీఘ్ర,శీఘ్రదర్శనం టికెట్లను 'మనమిత్ర'వాట్సప్ ద్వారా కూడా పొందవచ్చు. భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ www.aptemples.ap.gov.in లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ www.srisailadevasthanam.org ద్వారా కూడా పొందవచ్చు. భక్తుల సౌకర్యార్థం ఈ అతిశీఘ్రదర్శనం టికెట్లను గంట ముందు వరకు కూడా భక్తులు మనమిత్ర వాట్సప్ / ఆన్‌లైన్ ద్వారా పొందే అవకాశం కల్పించబడింది. భక్తులు ఆన్‌లైన్ సేవలను సులభతరంగా వినియోగించుకునేందుకు వీలుగా దేవస్థానం నందిసర్కిల్ దగ్గర, గంగాధరమండపం దగ్గర,ఉచిత క్యూలైన్ ప్రవేశద్వారం ఎదురుగా ఆన్‌లైన్ నమోదు సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

# పెంచిన ట్రేడ్ లైసెన్స్‌లపై తొలగని భయాందోళన

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు భారీగా పెరగడంతో రూ.కోట్లలో భారం పడనుంది.వీటిని వసూలు చేయడం మున్సిపల్ సిబ్బందికి తలనొప్పిగా మారే విధంగా ఉంది. ప్రస్తుతం పెంచిన రేట్లతో అవికాస్త రూ.4కోట్ల29లక్షలకు చేరింది. అధికారులు మాత్రం ప్రస్తుతానికి ఎంతో కొంత కడితే హెచ్చుతగ్గులు తర్వాత ఆలోచిస్తామని లేదంటే మార్చి నెల నుండి ఫైన్‌లతో వసూలు చేయాల్సి ఉంటుందనిచెబుతున్నారు. గత హెల్త్ అధికారి పెంచిన ట్రేడ్ లైసెన్స్‌ను మేమలు అమలు చేస్తున్నాము కానీ దానిపైన మేము బాధ్యులం కాదని, కలెక్టర్‌కే పూర్తి అధికారాలు ఉంటాయని సెలవు ఇవ్వడం కొసమెరుపు. ఒకవేళ కలెక్టర్ స్పందించి తగ్గించినా సగం మేర మాత్రమే తగ్గిస్తారని పూర్తి తగ్గించే ప్రసక్తే ఉండదని మున్సిపల్ అధికారులు చెప్పడంతో వ్యాపారులు అయోమయానికి గురవుతున్నారు. అయితే దీనిపైన మంత్రి టీజీ భరత్ చొరవతో అధికారిక ప్రకటన వెలువడేంతవరకు వేచిచూడాలి.

# అపరిశుభ్రంగా మారిన శ్రీ విష్ణు నందీశ్వర కోనేరు

(మొదటి పేజీ తరువాయి)




ఆలయంలో వెలసిన ఈశ్వరుడు, నందీశ్వరుడిపై రాతలు

ప్రసిద్ధిగాంచిన శ్రీ విష్ణు నందీశ్వర క్షేత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని భక్తులు వాపోతున్నారు. ముఖ్యంగా గర్భాలయానికి ఎదురుగానే ఉన్న కోనేరు అపరిశుభ్రంగా తయారైంది. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చినా ఆలయ అభివృద్ధికి అటవీ చట్టాలు అడ్డంకిగా మారాయని ప్రజలు అనుకుంటున్నారు. రానున్న మహా శివరాత్రి పర్వదినానికైనా ఆలయ సిబ్బంది కోనేరును ప్రక్షాళన చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఆలయ ఈఓతో పాటు, అర్చకులు, అధికారులు స్పందించి ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు కోనేరును శుభ్రం చేయాలని సమీక్ష ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బనగానపల్లెలో భారీ చోరీ

**బనగానపల్లెరూరల్,మేజర్‌న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని శ్రీనివాస జువెలరీ షాపు నందు శనివారంనాడు చోరీ జరిగినట్లు షాపు యజమాని తెలిపారు. శుక్రవారం రాత్రి షాపు మూసివేసి వెళ్లి శనివారం ఉదయం తెరిచేసరికి షట్టర్ తాళాలు తీసి ఉండటాన్ని గమనించిన షాపు యజమాని బనగానపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాపులో 50తులాల బంగారం, కేజి వెండి ఉందని వాటిని దొంగలు చోరీ చేశారని షాపు యజమానిపోలీసులకు తెలిపారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న బనగానపల్లె రూరల్‌సి.ఐ ప్రవీన్ కుమార్ వివరాలను సేకరించారు. క్లూస్ టీం పరిసరాలలోని క్లూస్‌ను సేకరించడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యా చేస్తున్నట్లు బనగానపల్లె రూరల్ సి.ఐ ప్రవీన్ కుమార్ తెలిపారు.

# హోమియో వైద్యంపై యువతకు శిక్షణ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**

చిన్న పిల్లలకు, మహిళలకు అన్ని రకాల జబ్బులకు హోమియోపతిలో వైద్యం ఉందని ఈ హోమియో వైద్యంపై అవగాహన పెంచుకోవడంపై యువతకు శిక్షణ ఇవ్వబడునని డా.రాగసులోచన, ఎమర్జెన్సీ హోమియో ఆసుపత్రి కన్సల్టెన్సీ రఘురాముడు యాదవ్‌లు శనివారం తెలిపారు. సీజన్‌లో వచ్చే అన్ని రకాల అనారోగ్య సమస్యలకు శాశ్వత మరియు త్వరగా పరిష్కారం కలదని తెలిపారు. నంద్యాల జిల్లాలోని బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు మండలంలో చదువుకుని ఖాళీగా ఉన్న యువతకు హోమియోపతి వైద్యంలో శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల యువకులు రూ.1000 ప్రవేశ రుసుము చెల్లించి ఈ నెల 15వ తేదీలోపు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. నంద్యాలలో సంజీవ్‌నగర్ రామాలయం ఎదురుగా ఉన్న వైద్యశాల డా.బండారు నాగేశ్వర్‌రావు యాదవ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదట విడత 20 మందికి మాత్రమే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9494166096 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

# అమ్మా అమ్మోరు తల్లి చల్లగా చూడమ్మా..

**కోసిగి మేజర్ న్యూస్:** ముల్లోకాలను ఏలే అమ్మలనుగన్న అమ్మ అమ్మోరు తల్లిగా పిలువబడే శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం రమణీయంగా కన్నుల పండుగగా శనివారం జరిగింది. శనివారం ఉదయం తెల్లవారుజామునుండి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కుడుము గుగ్గిళ్ళు, తీర్థప్రసాదాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం తెల్లవారుజామునుండి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండి అమ్మవారి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి కుంకుమార్చన, కలశాభిషేకం, మహామంగళారతి, ఆలయ అర్చకులు బసవరాజుగౌడు, గోవర్ధనగౌడు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. అనంతరం సాయంత్రం దొరల వంశీకులైన మురళీకృష్ణంరాజ్‌దొర, శ్రీనివాస్‌రాజ్‌దొర, రాజశేఖర్‌రాజ్‌దొరల ఆధ్వర్యంలో వారి నివాసం నుండి కుంభాభిషేకంతో మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి రథోత్సవంకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం వేలాది భక్తుల మధ్య అమ్మవారి రథోత్సవంను లాగి కన్నుల పండుగగా జరిగింది. ఈ రథోత్సవంకు తెలుగుదేశం, వైకాపా నాయకులు తిక్కారెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మురళీరెడ్డి, దీవాకర్‌రెడ్డితో పాటు కోసిగి మండల నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం సందర్భంగా భారీ పోలీసు



పూజలందుకుంటున్న శ్రీరేణుక యల్లమ్మదేవి

బందోబస్తును సిఐ మంజునాథ్, యస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. డియస్పి ఆదేశాల మేరకు రథోత్సంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగిసింది.

# కల్లూరు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర పరిధిలోని కల్లూరు అర్బన్ ప్రాంత సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత కొంతకాలంగా తమ 16 వార్డులు అభివృద్ధికి నోచుకోవడం లేదని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. శనివారం స్థానిక ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమీషనర్ పి విశ్వనాథ్‌తో కలిసి కల్లూరు 16వార్డుల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కూడలి నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు 340సి రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో ఆక్రమణలకు గురైన పార్కులను రక్షించాలని, వీధిదీపాల మరమత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, వీధికుక్కల బెడదకు నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత కొంతకాలంగా వీధిలైట్లు, కాలువలపైన ఎన్నిసార్లు తమ ఇంచార్జులు అధికారులకు విన్నవించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ఆమె కమీషనర్, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ల మార్పునకు స్థలం చూపించాలని తెలిపారు. ప్రధానంగా వచ్చే వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



పాల్గొన్న వార్డు ఇంచార్జులు, అధికారులు

సారించి వీలైనంత ఎక్కువగా మా వార్డులకు నీరందించే విధంగా కృషి చేయాలన్నారు. కమీషనర్ మాట్లాడుతూ నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. పార్కులు కబ్జా కాకుండా కాపాడుతామన్నారు. వీధిలైట్లు, మురికి కాలువలు, వీధి కుక్కల సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తెదేపా వార్డు ఇంచార్జులు పార్వతమ్మ, ఎస్‌సి రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజు, సిబ్బంది జునైద్, వాజీద్, పట్టణ ప్రణాధికాధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీశైల పాదయాత్రికుల సౌకర్యాలు, వసతులు పరిశీలన

**- వెంకటాపురం నుంచి పెచ్చెర్వు వరకు పరిశీలించిన ఎస్పి**
**- భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు**



భక్తులకు కల్పించిన వసతులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి సునీల్ షెరాన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నల్లమల అటవీ మార్గం గుండా వెళ్లే పాదయాత్రికులకు కల్పించిన సౌకర్యాలు, వసతులను జిల్లా ఎస్పి సునీల్ షెరాన్ పరిశీలించారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామం నుంచి శ్రీశైల క్షేత్రానికి భక్తులు అటవీ మార్గం గుండా వెళ్తారు. వారికి కల్పించిన వసతులను పరిశీలించేందుకు డిఎస్పి రామాంజి, అటవీ శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. వెంకటాపురం, గోసాయికట్ట వీరాంజనేయ స్వామి గుడి, నాగులూటి వీరభద్ర స్వామి దేవాలయం, దామర్ల కుంట, పెచ్చెర్వు వరకు భక్తుల వసతులను, సౌకర్యాలను పాదయాత్రగా వెళ్లే పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లడుతూ శివరాత్రి మహాపర్వ దినాన్ని పురస్కరించుకొని జ్యోతిర్లంగా క్షేత్రమైన శ్రీశైలానికి భక్తులకు వేలాదిగా పాదయత్రాగా అటవీ మార్గం గుండా ప్రయాణిస్తుంటారని అన్నారు. అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయమై తాగునీరు, ఆహారం తదితర వసతులు కల్పించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రభుత్వం నుంచి అన్ని శాఖల అధికారులు భక్తులకు సేవలందించాలన్నారు. వెంకటాపురం నుంచి శ్రీశైలం వరకు భక్తుల స్థితి గ తులను పరిశీలిస్తు తక్షణ సహాయం అందించాలని అన్నారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం భక్తులు ఓం నమ శివాయ అంటూ పరమేశ్వరుని తలచకుంటు వెళ్లారని , అధికారులు నిర్లక్ష్యం వహించకుండా భక్తులకు అండగా నిలిచి సహాయ చర్యలు అందించాలని , ప్రధానంగా శాంతి భద్రతలకు భంగం కలకుండా , నేరాలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.భక్తుల భద్రత దృష్ట్యా పోలీసు బాంబ్ డిస్పోజల్ టీం సహాయంతో ప్రత్యేక తనిఖీలు చేశామన్నారు. జిల్లా స్పెషల్‌పార్టీ సిబ్బందితో కాలినడక మార్గాన్ని పోలీసుల స్వాధీనంలోకి తీసుకోని భద్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటుగా పోలీసు అధికారులు, అటవీ శాఖ అధికారి జాకీర్ హుశేన్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కమీషనర్ బదిలీ బాధాకరం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమీషనర్‌ను బదిలీ బాధకరమని మాజీ ఎంఐఎం అధ్యక్షుడు, మేనేజింగ్ కమిటీ ఇమామ్ ఖాసీం అధ్యక్షుడు నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కమీషనర్ హయాంలో అభివృద్ధి చెందాయని, రెండు సిగ్నల్ ప్రపోజల్ పెట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేనిందుకు కమీషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండు చోట్ల సిగ్నల్స్ వేయడంతో ట్రాఫిక్ కొంత తగ్గిందని, శ్రీనివాస్ భవన్, మున్సిపల్ రోడ్డు వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు తనిఖీలు చేస్తూ, మున్సిపాలిటీ నిధులకు



కృషి చేస్తున్న కమీషనర్‌ను బదిలీ చేయడం దురదృష్టకరమన్నారు. కమీషనర్‌కు పూలమాలలు వేసి శాలువలతో సన్మానించారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఒలింపియాడ్‌లో గురురాజా పాఠశాలకు బంగారు పతకాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్‌కు చెందిన సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సివి రామన్ సైన్స్ ఒలింపియాడ్‌లో నంద్యాల శ్రీగురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బంగారు పతకంతో పాటు 14మంది విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపపారు. హైదరాబాద్ మహానగరం రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు, శాసనసభ్యులు చింతమనేని



విద్యార్థులను అభినందిస్తున్న సుచిర్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు

ప్రభాకర్, ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్, శివాజీరాజా చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. 7వ తరగతి విభాగంలో సరయు బంగారు పతకంతో పాటు నగదు పారితోషికాన్ని అందుకున్నది. సరయు వరసగా నాలుగోసారి బంగారు పతకం అందుకోవడం విశేషం. మూడో తరగతి విభాగంలో ప్రమోద్‌రెడ్డి మొదటి ర్యాంక్, నాలుగో తరగతి విభాగంలో ఇషాన్‌రెడ్డి జిల్లా లెవెల్‌లో ఫస్ట్‌ర్యాంక్‌లతో పాటు మరికొన్ని విభాగాలలో ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. రాయలసీమలో బెస్ట్ పాఠశాలగా మా స్కూల్ డైరెక్టర్ మౌలాలిరెడ్డికి చాత్రాలయ పురస్కారం అందించడం మా పాఠశాల సాధిస్తున్న విజయాలకు నిదర్శనమన్నారు.

# హౌళగుంద ఢణాపురం రోడ్డుకు ఎట్టకేలకు మహర్ధశ పట్టనుంది

**★ సోమవారం నుండి హౌళగుంద వైపు నుండి రోడ్డు నిర్మాణ పనులు మొదలవుతాయన్న ఆర్‌అండ్‌బి ఈఈ పద్మనాభరెడ్డి**

**హౌళగుంద,మేజర్‌న్యూస్‌:** హౌళగుంద డణాపురం ప్రధాన ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఎట్టకేలకు మహర్ధశ పట్టనుంది. సింగిల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగ టెండర్ కూడా జరిగాయని ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్(ఈఈ) పద్మనాభరెడ్డి శనివారం మేజర్‌న్యూస్‌తో తెలిపారు. ఎన్నో ఏళ్లగా ఆ రోడ్డు మార్గంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందలను గ్రహించి ప్రజాభిప్రాయ మేరకు సోమవారం నుండి హౌళగుంద వైపు నుండి రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెడాతామని ఈఈ తెలిపారు. హౌళగుంద నుండి డణాపురం వరకు మొత్తం 26.6 కిలో మీటర్ ఉండగా హౌళగుంద నుండి 13.6 కిలో మీటర్‌లో సీసీ,బిటి రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డును సుగుణ కన్స్‌ట్రక్చర్స్ కాంట్రాక్టర్ రఘునాథరెడ్డి ద్వార నిర్మాణ పనులు జరగుతాయన్నారు. ఆదేవిధంగా ఆటు డణాపురం వైపు నుండి కూడా సగభాగం రోడ్డుకు నిధులు మంజూరు అయాయని ఆదోనికి చెందిన కాంట్రాక్టర్ బలరామప్పచౌదరి ద్వార జరగే నిర్మాణ పనులు కొద్దిగా ఆలస్యంగా మొదలవుతాయన్నారు. ఎందుకంటే ఆయన ప్రస్తుతం ఆదోని శిరుగుప్ప రోడ్డు పనులను చేస్తున్నారని అన్నారు. ముందుగా హౌళగుంద వైపు మాత్రం సోమవారం నుండి రోడ్డు పనులను మొదలు పెడుతున్నట్లు స్పష్టం చేశారు. కాగ ఈ ప్రధాన రోడ్డుకు 2009వ సంవత్సరంలో ఆలూరు ఎమ్మెల్యేగా పరిపాలించిన దివంగత మాజీ శాసనసభ్యురాలు పాటిల్ నీరాజారెడ్డి హయామంలో ప్యాచింగ్ పనులను జరిగాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు అంటే దాదపు 17 ఏళ్ళ గడుస్తున్న రోడ్డుకు బిటి నిర్మాణం జరగలేదు. ఆమే తరవాత ఆలూరు నియోజికవర్గంలో పరిపాలించిన ఎవ్వరు కూడా రోడ్డును పట్టించుకున్న పాపనపోలేదు. అందుకే ప్రధాన రోడ్డు అంతా అధ్వాన్నంగా మారి ఈ దుస్థితికి చేరుకుంది. గత వైసీపీ ప్రభుత్వ హయామంలో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైయాయి సదురు కంట్రాక్టర్ వచ్చి అర్థ పనులను డణాపురం వైపు నుండి మొదలు పెట్టి మధ్యలోనే ఆర్ధాంతరంగా పనులను నిలుపుదల చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు సింగల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయాయని సోమవారం నుండి పనులు మొదలవుతాయని ఆర్‌అండ్‌బి ఈఈ చెప్పడం జరగింది. ఎట్టకేలకు ఈ రోడ్డుకు ఇప్పుడైనా మహర్ధశ వస్తోందో చూద్దాం.

# విద్యాంజలి కార్యక్రమం పై అవగాహన సదస్సు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** విద్యాంజలి కార్యక్రమాన్ని సమ్మర్ధవంతంగా అమలు చేసి మన పాఠశాలలో అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఎంఈఓ లు శోభా వివేకవతి, గంగాధర్ లు అన్నారు. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శోభ వివేకవతి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు విద్యాంజలి 2.0 పోర్టల్ లో పొందుపరచాలన్నారు. రాబోయే రోజు



మాట్లాడుతున్న ఎంఈఓ

ల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని అందుకు తగ్గట్టుగా పాఠశాలలకు కావలసిన వసతులను పొందుపరచుకోవాలని సూచించారు. స్కూల్ అవసరాలు పోస్ట్ చేయడంతో పాటు స్కూల్ అభివృద్ధికి డిజిటల్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యాంజలి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసి మన పాఠశాలలో అబివృద్ధికి అందరం భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణం సిజ్..కేసు నమోదు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం ఈర్లదిన్నె గ్రామంలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రేషన్ దుకాణం సిజ్ చేసి... కేసు నమోదు చేశామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ పేర్కొన్నారు. శనివారం మండలంలో జిల్లా రిజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మండల రెవెన్యూ అధికారులతో కలసి ఈర్లదిన్నె గ్రామంలో రేషన్ దుకాణం 1305026 పై ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్రమానిల్వలు గుర్తించి సిజ్ చేశామాని తెలిపారు. ఈసందర్భంగా తనిఖీలో 270కేజీల ఫోర్టీఫాయిడ్ రైస్ బ్యాగులు,34పాకెట్ల కంది పప్పు,ఆయిల్ పాకెట్లు22,3కేజీల రైస్ ప్యాకెట్లు24 అధికంగా ఉన్నాయని అందుకు షాప్ సిజ్ చేసి సరుకులను గ్రామ సచివాలయంకు తరిలించమనిఅధికారులు తెలిపారు. రేషన్ దుకాణం యాజమాని అనిల్ కుమార్ పై సెక్షన్ 6ఏ కేసు నమోదు చేశామాని తెలిపారు. ఈ ఆకస్మిక దాడులో రీజనల విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవన్ కుమార్,వెంకటరమణ మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్,విఆర్ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు నైపుణ్యాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రముఖ డేటా సైన్స్ డాటావ్యాలీ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఒప్పందం అనంతరం ఆయన మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు పరిశ్ర మ అనుభవం కలిసినప్పుడే విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని తెలిపారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగి ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగవుతాయని ఆయన అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఏ ఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు నిరంతర శిక్షణ, పరిశ్రమతో నేరుగా అనుసంధానం లభిస్తుందని పేర్కొన్నారు. పరిశ్రమ- విద్యా సంస్థల మధ్య సహకారం మరింత బలోపేతం కానుందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.



# అక్రమ టోల్ గేట్ వసూళ్లను నిలిపివేయాలి

**-ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి స్పందించే తక్షణమే నిలుపుదల చేయాలి**




**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచర్ల మండలంలోని ఆర్. కొత్తపల్లి గ్రామం వద్ద ఎన్. హెచ్ 340ఎ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన టోల్గేట్ వద్ద ప్రయాణికుల, వాహనదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం తక్షణమే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు అన్నారు. మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణ పనులు ఓవైపు కొనసాగుతుండగానే మరోవైపు టోల్గేట్ వసూళ్ల పేరుతో అక్రమ ధనాజనే ధ్యేయంగా ప్రయాణికుల వాహనదారుల నుంచి ముక్కు పిండి టోల్గేట్ వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రయాణికులకు కనీస వసతులు లేకుండా, రహదారి భద్రత గాలికి వదిలేసి కేవలం వసూళ్ల మీదనే దృష్టి కేంద్రీకరించడం, వసూళ్లకు అనుమతులు ఇచ్చిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని అన్నారు. రహదారిపై విద్యుత్తు, లైటింగ్ సౌకర్యం లేని కారణం చేత అనేక ప్రమాదాలు నేటికీ సంభవిస్తున్నాయని, నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిలను నాణ్యత లేకుండా నిర్మిస్తూ,రహదారి నిర్మాణంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్రమ టోల్గేట్ వసూళ్ళను నిలిపివేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# శాఖా గ్రంథాలయానికి 'శ్రీమద్భాగవతం' వితరణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పద్మావతి నగర్‌లోని శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయానికి ఇస్కాన్ ఆలయ కమిటీ శనివారం శ్రీమద్భాగవత గ్రంథాలను విరాళంగా అందజేసింది. సుమారు రూ. 8,000 విలువైన 18 పుస్తకాల సెట్‌ను ఇస్కాన్ ప్రతినిధి చరణారవిందా దాస్ గ్రంథాలయ ఇంచార్జ్ ఆర్.ఈ. శ్రీధర్‌కు అప్పగించారు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సమాజానికి పంచడమే లక్ష్యంగా నంద్యాలలోని 20 సంస్థలకు ఈ పుస్తకాలను వితరణ చేస్తున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. పోటీ పరీక్షల పుస్తకాలు, నవలలు కూడా అందుబాటులో ఉన్నాయని, రూ. 100 చెల్లించి సభ్యత్వం పొందాలని గ్రంథాలయ ఇంచార్జ్ కోరారు. కార్యక్రమంలో కేదార్నాథ్, నరేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల చట్టాలపై గ్రామ ప్రజలకు అవగాహన

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని సచివాలయం-1 నందు శనివారం వీధుల్లో, షాపుల దగ్గర బాల్య వివాహం నిర్మూలిద్దాం అంటూ ప్రజలతో విఆర్ఓ ఉమ్మన్న ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై శ్రద్ధ వహించాలని, 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు వివాహం చేయకూడదని, వివాహం చేసిన ఎడల చట్టపరమైన కఠినశిక్షలు ఉంటాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. కావున ప్రతి ఒక్కరం బాల్య వివాహాలను అరికట్టి, పిల్లల జీవితాలు నాశనం కాకుండా కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణ అంగన్‌వాడి వర్కర్లు, ఎంఎస్‌కె షాహినాబేగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తండ్రిని హతమార్చిన కుమారుడు అరెస్టు



మాట్లాడుతున్న తాలుక సిఐ తేజా మూర్తి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాజీ నగర్‌లో నివాసముంటున్న దేవరాజ్ అనే వ్యక్తిని ఈ నెల 5న కుమారుడు రవి కుమార్ హత్య చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ కేసులో నింధితుడు రవికుమార్‌ను శనివారం అరెస్టు చేసినట్లు తాలుక సిఐ తేజ మూర్తి తెలిపారు. ఈ నెల 5న తండ్రితో గొడవపడి కుటుంబ సభ్యులు చెప్పినా వినకుండా దేవరాజ్‌ను హాల్‌లో నుంచి బెడ్‌రూంలోకి తీసుకెళ్లి కొట్టడంతో చనిపోయినట్లు విచారణలో తేలిందని, ఈమేరకు నింధితుడిని బి తాండ్రపాడు గ్రామ శివారులో రింగురోడ్డు బ్రిడ్జి కింద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ కేసును త్వరగా చేధించిన ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డి, హనుమంత రెడ్డి, సిబ్బందిని డిఎస్పీ బాబు ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ రామచంద్ర, సిబ్బంది ఉన్నారు.

# రసవత్తంగా సాగిన గిరకబండి లాగు పోటీలు

**తుగ్గలి , మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనే ముక్కెళ్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు సందర్భంగా శనివారము అంతరాష్ట్రియ గిరక బండి లాగు పోటీలు రసవత్తంగా సాగాయి. ఈ పోటీలను గిరక బండి లాగు పోటీల కమిటీ వారు ప్రారంభించారు. ఈ పోటీలు ఉరుసు కు వచ్చిన భక్తులకు, బంధువులకు, రైతులకు మంచి ఉత్సాహాన్ని నింపాయి. గిరక బండి లాగు పోటీలలో విజేతైన వృషబాల యజమానులకు మొదటి బహుమతి రూ.20 వేలు నగదు ను బండపల్లి మునెప్పు, బండపల్లి చంద్రన్న,రెండవ బహుమతి రూ.15 వేలు ను బోగ మునిస్వామి,మూడవ బహుమతి రూ.10 వేలు ను బి.సి. బొజ్జన్న, బుల్లేని రామయ్య నాల్గవ బహుమతి రూ.5 వేలు నుమస్తానయ్యస్వామి కమిటీ,ఐదవ బహుమతి, రూ.3 వేలు ను జిల్లా కార్తీక్ లు అందజేశారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం | 08 ఫిబ్రవరి 2026

# నంద్యాలలో ఘనంగా తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పోటీలు




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల అద్భుతమైన ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ అలవడతాయని చిత్తూరు జిల్లా ఆదాయ పన్ను శాఖ అధికారి రమణారావు అన్నారు. శనివారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల 'స్వామి వివేకానంద'ఆడిటోరియంలోఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.టి. చంద్రమౌళి పర్యవేక్షణలో, మాస్టర్ బాల కృష్ణ నిర్వహణలో కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బెల్ట్ గ్రేడింగ్' పరీక్షలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి సుమారు 140 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐటీ అధికారి రమణారావు, క్రీడాభారతి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ పాల్గొని విజేతలకు వివిధ కేటగిరీల బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగాడాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ "పిల్లల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం. తల్లిదండ్రులు, పాఠశాలలు వారిని క్రీడల వైపు ప్రోత్సహించాలి." ఇన్ కమ్ టాక్స్ ఆఫీసర్ రమణారావు మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి. ఏకాగ్రత పెరగడానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహదపడతాయన్నారు. శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మాట్లాడుతూమార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు .డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ తైక్వాండోఒలింపిక్ క్రీడ. దీనిపై పట్టు సాధిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గొప్ప అవకాశాలు ఉంటాయన్నారు. క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను తిలకించారు.

# ఎస్.ఐ శ్రీకాంత్‌ను కలిసిన టీడీపీ నాయకులు






**ఎస్.ఐ శ్రీకాంత్‌కు బొకేను అందిస్తున్న టీడీపీ నాయకులు**

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన టీడీపీ యువనాయకులు చవ్వా శివారెడ్డి, పైడెల పవన్ రెడ్డి మరియు టీడీపీ కార్యకర్తలు స్థానిక పోలీసు స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ జి. శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్.ఐకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపి గ్రామాల్లో శాంతిభద్రతలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం టీడీపీ యువనాయకులు చవ్వా శివారెడ్డి, పైడెల పవన్ రెడ్డి, చవ్వా అమర్నాథ రెడ్డి, అత్తార్ బాష (ఫీల్డ్ అసిస్టెంట్) , వెంకటేశ్వర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డీలు పాల్గొన్నారు.

# క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు

**– కలెక్టర్ గణియా రాజకుమారి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ గణియా రాజకుమారి అన్నారు. క్యాబ్ బుక్ చేసుకున్నంత సులభంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలు వినియోగించుకోవచ్చునన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో డ్రోన్ సేవలకు సంబందించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్లే స్టోర్‌లో



**పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం**

అందుబాటులో ఉన్న యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్‌సేవలను సులభంగా బుక్ చేసుకోవచ్చునన్నారు. డ్రోన్ సేవలతో పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలను వ్యవసాయ భూములపై చల్లే సౌకర్యం ఉందన్నారు. దీని వల్ల సమయం, కూలీల వ్యయం ఘననీయంగా ఆదా అవుతుందన్నారు. ఒకే యాప్‌లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలుందన్నారు. రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి ప్రాంతంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆమె ఆదేశించారు.

# సైనికుల్లా అంకిత భావంతో పనిచేయాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల లోపు ప్రతి కార్యకర్త సైనికుల్లా క్రమశిక్షణతో అంకిత భావంతో టీడీపీ కోసం పనిచేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చినట్లు రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. నారాలోకేష్ను రామకృష్ణ మంగళగిరిలో తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బూత్ మెనేజ్మంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో కలిశారు. వీక్ బూత్ ఇంచార్జిల శిక్షణా కార్యక్రమం మంగళగిరిలో జరిగింది. గ్రామాలలో టీడీపీని మరింత బలోపేతం చేసేలక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని నారాలోకేష్ పిలుపు ఇచ్చారని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధితో కూడిన పాలన

**-వైసీపీ నాయకులు చేసే డైవర్షన్ పాలిటిక్స్ ను ప్రజలు నమ్మరు**

**-వైసీపీ హయాంలో లడ్డు ప్రసాదం కల్తీ జరిగింది..**

**-అంబటి రాంబాబుని కాపులు నమ్మే పరిస్థితిలో లేరు..**

**-ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య**

**ఆళ్ళగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధితో కూడిన పాలన సజావుగా జరుగుతోందని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన అనేక అవకతవకలు, ఘోరాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో వైసీపీ నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ కి తెర లేపారన్నారు. తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని అందులో నెయ్యే లేదని కొన్ని రసాయనాలు వాడి నెయ్యి లాగా తయారుచేసి సరఫరా చేసిందని ఎన్ డి డి బి ఖచ్చితమైన రిపోర్టు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీన్ని వక్రీకరిస్తూ వైసీపీ నాయకులు సిబిఐ మాకు క్లీన్ చీట్ ఇచ్చిందని ప్రజలని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాపు నేత అంబటి రాంబాబు పై కూటమి ప్రభుత్వం దాడి చేసిందని కాపులను రెచ్చగొట్టే విధంగా కొత్త నాటకానికి వైసీపీ నాయకులు తెర లేపారని కాపులు అంబటి రాంబాబుని ఎప్పటికీ నమ్మరని గుర్తుంచుకోవాలన్నారు. అంబటి రాంబాబు నారా చంద్రబాబు



నాయుడు పై నీచంగా దిగజారిన మాటలతో విరుచుక పడడం సరికాదని హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసే జిమికులన్నీ ప్రజలు చూస్తున్నారని ఎటువంటి పరిస్థితుల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మరని తెలిపారు. జనసేన నాయకులు మైలారు శ్రీరాములు, కొండపేట వీరయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, చలివెందుల రాజారాం, దూలం చైతన్య పాల్గొన్నారు.

# చేపల పెంపకంతో లాభాలను పొందాలి

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 32 వేల చేప పిల్లలను పెనుమాడ చెరువులోకి వదిలినట్లు పత్తికొండ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె.నబీ సాహెబ్ ,మత్స్య శాఖ ఉప సంచాలకులు డా,,రంగనాథబాబు ,ఏడి శ్యామల,కర్నూలు ఏడి సంధ్యారాణి,



మండల టీడీపీ నాయకులు కటారుకొండ మర్రిశ్రీరాములు,యూ.గురుస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నబీ సాహెబ్ మాట్లాడుతూ చేప పిల్లలకు 60 శాతం సబ్సీడీతో వదిలామని తెలిపారు.అలాగే చేపల పెంపకం ద్వారా కమిటీ సభ్యులందరూ లబ్ధిపొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామలక్ష్మి,ఎఫ్‌డిఓలు నాగరాజు,మద్దిలేటి, మత్స్యశాఖ సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు,సాగునీటి సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి ,ఎమత్స్యశాఖ గ్రామ సహాయకురాలు చంద్రకళ,ఇంకా పలువురు టీడీపీ నాయకులు,కటారుకొండ ,పెనుమాడ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆలిగర్ యూనివర్సిటీలో ఎండి సీటు సాధించిన శిరివెళ్ల యువతి

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్లలో సాధారణ నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ హకీం బాషా కుమార్తె షేక్ అమ్తుల్ మయూనా ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని ఎండి సీటును ఉత్తరప్రదేశ్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కళాశాల ఆలిగర్ ముస్లీం యూనివర్సి టీలో సాధించారు. దీంతో హకీం బాషా స్వగృహంలో మయూనాను ఉపాధ్యాయులు, బంధు మిత్రులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. డా.అమ్తుల్ మయూనా 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు శిరివెళ్లలోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో, అలాగే 6,7వ తరగతి శిరివెళ్ల కస్తూరిబా గాంధీ పాఠశాలలో, 8 నుంచి 10వ తరగతి వరకు శిరివెళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లో ఆ తరువాత కడప ఫాతిమా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి ఇప్పుడు ఎండి చేయుటకు ఆలిగర్ యూరివర్సిటీలో సీటు సాధించింది. అలాగే ఉర్దూ మీడియంలో 10వ తరగతిలో స్టేట్ 4వ ర్యాంక్, ఇంటర్మీడియట్‌లో స్టేట్ 6వ ర్యాంక్ సాధించడం, అలాగే ఎంబిబిఎస్ ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం జరిగింది.

# పేద ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి

**– ఆరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు.జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 6 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. తూడిచెర్ల గ్రామానికి చెందిన హరికృష్ణకు రూ.25,024లు, జూపాడుబంగ్లాకు చెందిన ఇందిరమ్మకు రూ.32,028లు, తంగడంచకు చెందిన శ్రీనివాసులుకు రూ.13,301లు, 80 బన్నూరుకు చెందిన అహల్య సిద్ధిరెడ్డికి రూ.42,919లు, పారుమంచాలకు చెందిన ఈశ్వరమ్మకు రూ.41,441లు, మండ్లెం చెందిన రూ.81,000లు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంపీడీఓ, తహశీల్దార్, టీడీపీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. బ్యాంక్‌లో జమ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్ రెడ్డి, 80 బన్నూరు సొసైటి చైర్మెన్ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మీ, మాజీ సర్పంచు రవికాంత్, జంగాల పెద్దన్న, సుధాకర్, రాముడు, రవికుమార్ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, దేవసహాయం, హుస్సేనయ్య, కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ గౌడు, అడ్డాకుల ప్రసాద్, సుబ్బన్న, అశోక్, ఉస్మాన్, పుల్లయ్య, లబ్ధిదారులు, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఈ కేవైసి వెరిఫికేషన్‌ను పరిశీలించిన ఆర్డీఓ విశ్వనాథ్

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలోని సచివాలయం నందు శనివారం నంద్యాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ చల్లా విశ్వనాథ్ రైతుల యొక్క ఈకేవైసిని వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పిపి డ్రాఫ్టులోని తమ వివరాలను సరిగా చూసుకోవాలని రైతుల యొక్క పొలం వివరాలు తప్పుగా ఉంటే సరి చేస్తామని ఆయన తెలిపారు. రైతుల యొక్క వివరాలు సరిగా ఉంటే పాసుబుక్కు ప్రింటింగ్‌కు పంపడం జరుగుతుందని రైతులు పిపి డ్రాఫ్టులోని తమ వివరాలను సరి చేసుకొని సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథ్, తహశీల్దార్ సుభద్ర, వి.ఆర్.ఓ సాంబశివుడు, విలేజ్ సర్వేయర్ నాగార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఒంటెడుదిన్నెలో ఘనంగా మిన్నల్ల తాత ఉరుసు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో వెలసిన మౌళాలి తాత, మిన్నల తాతలుఉరుసును శనివారం గ్రామస్థులు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారి దర్గాను ప్రత్యేక రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉరుసు సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున స్వామివారికి ఫాతేహాలు సమర్పించారు. మొక్కులు తీర్చుక ఉన్నారు. ఉరుసుకు కార్యక్రమానికి గ్రామస్థులే కాక చుట్టు పక్కల గ్రామాల కు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి ఉరుసు కార్య క్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ తిరుపతయ్యానాయు డు, రమణచౌదరి, తిమ్మారెడ్డి, ఉపేంద్రరెడ్డి, గ్రామాధ్యక్షుడు రమేష్తోచారి, రాంపురం రఫీక్, రమేష్నాయుడు, పిల్లిగుండ్ల ఉల్లిగడ్డలరాముడు, శివన్న, నాగన్న,సరేష్కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లాస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే:** మిన్నల్ల తాత ఉరుసు సందర్భంగా ఒంటెడుదిన్నెలో జిల్లాస్థాయి బండలాగుడు పోటీలను స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడంకోసం ఈలాంటి సాంప్రదాయాలు ఎంతో అవసరం అన్నారు. రైతుల జీవన విధానానికి అనసంధానమైన ఈ క్రీడలు గ్రామాలలో ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. ఈ బండలాగుడు పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 22 ఎద్దుల జట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.



# మంత్రి బి.సికి వినతీపత్రం అందజేసిన ఉద్యోగ సంఘాలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధ్యాయ ఫించనర్లకు రావాల్సిన సుమారు 35వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో దీనిపై స్పష్టమైన కేటాయింపులు చూపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి ఈ మేరకు శనివారంనాడు బనగానపల్లె మంత్రి బి.సి క్యాంపు కార్యాలయంలో వినతీపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లు నాలుగు విడతల డి.ఎలు వేతన సవరణ మొదలైన వాటి కోసం సిట్టింగ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నగదు చెల్లింపు కష్టమయితే బాకికి భూమి ఇవ్వాలని అనే ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు తీసుకు రావాలన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల డిమాండ్‌కు సానుకూలంగా స్పందించిన మంత్రి వారి సమస్యలను ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లిసమస్యను పరిష్కరిస్తామన్నారు.




వినతీపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

# రాష్టంలో ఉత్తమ కంటి డాక్టర్ గా చిరంజీవి..

**- ఏడాది లో 411 కంటి ఆపరేషన్లు**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులుగా పని చేస్తున్న పి. చిరంజీవి ఎంఎస్, అప్తల్ రాష్ట్రం లోనే ఉత్తమ డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. 2025 ఏడాది కు గాను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో 411 కంటి ఆపరేషన్లు చేసి రికార్డు సృష్టించారు. ఇది ఒక గొప్ప పరిణామంగా భావించవచ్చు. ఇలాంటి వైద్యులు సేవలు ఎమ్మిగనూరు ప్రజలకు ఎంతో అవసరం. 2026 జనవరి 1 వ తేదీన కంటి డాక్టర్ పి చిరంజీవి ను బెస్ట్ డాక్టర్ గా గుర్తిస్తూ రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ మెడికల్ హెల్త్ సెకండరీ డైరెక్టర్ కేవిఎన్ చక్రధర్ బాబు ( ఐఏఎస్) లేఖ పంపారు. చిరంజీవి బెస్ట్ డాక్టర్ గా గుర్తించి ప్రశంసపత్రం పంపారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన డాక్టర్ పి చిరంజీవి మొదటి మొదటిగా 2020 లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉద్యోగంలో చేరారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు 5 ఏళ్లలో దాదాపు 2 వేల కంటి ఆపరేషన్లు చేశారు. ఉత్తమ డాక్టర్‌గా ఎంపికైన చిరంజీవి ను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఆది నాగేష్ తో పాటు ఇతర వైద్యులు నర్సులు,ల్యాబ్ టెక్నీషన్,లు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ముక్కెళ్లలో ఘనంగా మస్తానయ్య స్వామి ఉరుసు

**తుగ్గలి ,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనే ముక్కెళ్ల గ్రామంలో శనివారం మస్తానయ్య స్వామి ఉరుసు ఘనంగా జరిగింది. ముక్కెళ్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి మస్తానయ్య స్వామి ఉరుసును గ్రామస్తులు మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించచడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు మస్తానయ్య స్వామి దర్గాకు వెళ్లి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షులు వై. ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపిటిసి రాశులమ్మ, టిడిపి నాయకులు టి. రామచంద్ర, చిన్న బోజ్జన్న, మల్లికార్జున, బాలు, అర్చకులు హరి, శ్రీనివాసులు, వైసిపి నాయకులు బండపల్లి చంద్రన్న, గిడ్డయ్య ,బండపల్లి వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, రంగుడు, లక్ష్మణస్వామి, చిరంజీవి, మునెప్ప, డిష్ సూరి, చంద్రశేఖర్ యాదవ్, గుడుంబాటి రామానాయుడు, రాజు, రాజశేఖర్, తదితరులతోపాటు గ్రామ ప్రజలు దర్గాను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు.



మస్తానయ్య దర్గా లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ:** ముక్కెళ్ల గ్రామంలో శనివారం జరిగిన మస్తానయ్య స్వామి ఉరుసు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజవర్గంలోనే ప్రజలందరూ సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలని స్వామికి పూజలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈమె వెంట జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, పత్తికొండ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు బండపల్లి చంద్రన్న, గిడ్డయ్య ,బండపల్లి వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, రంగుడు, లక్ష్మణస్వామి, చిరంజీవి,మునెప్ప, డిష్ సూరి, చంద్రశేఖర్ యాదవ్,గుడుంబాటి రామానాయుడు, రాజు, రాజశేఖర్, తదితరుల పాల్గొన్నారు .తోపాటు గ్రామ ప్రజలు దర్గాను దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు.

**అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బుల్లెని బ్రదర్స్ :** ముక్కెళ్ల గ్రామంలో మస్తానయ్య స్వామి ఉరుసు సందర్భంగా శనివారం బుల్లెని బ్రదర్స్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బుల్లెని బ్రదర్స్ చిన్న బొజ్జన్న, నడిపి వెంకటేష్, చిన్న వెంకటేష్, లక్ష్మణ స్వామి, రామయ్య, పెద్ద వెంకటేష్, సూరి, నాగరాజు, వెంకటస్వామి లు మాట్లాడుతూ ఉరుసుకు వచ్చే భక్తులు, వ్యాపారస్తులు అన్నం కోసం ఇబ్బందుల కు గురికాకుండా ఉండేందుకు తాము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దన్నారు. అలాగే మస్తానయ్య స్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

# గ్రూప్-2 విజేతకు సన్మానం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని గీతా వీధికి చెందిన చెందిన ప్రముఖ శిల్పి షేక్ బాషాధర్మపత్నిమాబ్బీలల కుమార్తె సోనియా గ్రూప్..2 కు ఎంపికైన సందర్భంగా రోటరీ క్లబ్ తరపున సన్మాన కార్యక్రమం చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ సోనియా గ్రూప్ వన్‌కు కూడా సెలెక్ట్ కావాలని , మరల వారు ఇదే విధంగా రోటరీలో సన్మాన కార్యక్రమం చేయించుకోవాలని కోరారు. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మీరు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు పాం రెడ్డి మాట్లాడుతూ సానియా మా పాఠశాల విద్యార్థి కావడం మాకు చాలా గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పోలేపల్లె సత్యనారాయణ, సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్, మల్లేశ్వర రెడ్డి, బద్దిశెట్టి సత్యనారాయణ, ఎలిశెట్టి సురేష్, బాలిరెడ్డి, మాటీవీ ప్రసాద్, పేరూరు విజయ్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రూ. 5కోట్ల75లక్షలతో నిర్మించే ఆసుపత్రి అదనపు గదులు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలను చాలా పరిశ్రభంగా ఉంచుకున్నారని డాక్టర్లను ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై అక్కడున్న రోగులతోనూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్, కుమార్‌రెడ్డి, లోక్‌నాథ్ వెంకటపతి, న్యాయవాది సురేష్ కుమార్, మనోహార్ చౌదరి, బిజెపి నాయకులు రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# అంగరంగవైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం

**పత్తికొండ, మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యేకు కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. సాయంత్రం రథోత్సవానికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే, సర్పంచఖఖ్ కొమ్ము దీపిక కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవంకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అశేష జనవాహిని మధ్య తేరుబజారు నుండి చక్రాల రోడ్డు వరక పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, సురేష్ కుమార్, ప్రమోద్ కుమార్‌రెడ్డి, పుండుకూరు బ్రహ్మయ్య,తహశీల్దార్ హుసేన్‌సాబ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన కుమ్మరి సుధాకర్



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏపి రాష్ట్ర శాలివాహన, కుమ్మరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపు కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారని, నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని అధిష్టానం సూచించినట్లు కుమ్మరి సుధాకర్ తెలిపారు.

## హోరాహోరీగా బండలాగుడు పోటీలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని మిద్దెపల్లె గ్రామంలో మిన్నెల్ల స్వామి, మౌలాలిస్వామి, కాశీంస్వామిల 13వ ఉరుసు ఉత్సవాలనను ఘనంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా శనివారం నిర్వహించిన అంతరాష్ట్ర న్యూ కేటగిరి సైజ్ ఎద్దుల బండలాగుడు పోటీలు, కబడ్డీ పోటీలను గ్రామ పూజలు చేసి ప్రారంభించారు. ఆయా పోటీలు హోరాహోరీగా జరిగాయి. విజేతలకు దాతలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

# కబ్జాదారుల ఆగడాలు అరికట్టండి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని సాక్షి నివాస్ పరిసరాలలో కబ్జాదారుల ఆగడాలను అరికట్టి తమకు న్యాయం చేయాలని కాలనీకి చెందిన చంద్రమౌళి, అనీల్‌సాయి, అరవింద్‌లు కోరారు. ఆ మేరకు శనివారం వారు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాక్షినివాస్ పరిసరాలలో తమకు వారసత్వంగా సంక్రమించిన తమ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు. ఆ ప్రాంతంలో భూమి ధరలు విపరీతంగా పెరగడంతో కొంతమంది వ్యక్తులు లేని వివాదాలను సృష్టించి ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వాపోయారు. అధికారులు కలుగజేసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం | 08 ఫిబ్రవరి 2026

## ఉపాధ్యాయుడి పాత్రే కీలకం


మాట్లాడుతున్న ఏపిసి లోకరాజు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకంగా ఉంటుందని సమగ్ర శిక్ష పిఓ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ లోకరాజు అన్నారు. శనివారం కర్నూలు మండల విద్యా శాఖ అధికారి అబ్దుల్ రహిమాన్ ఆద్వర్యంలో కర్నూలు మండల పరిధిలోని ఉపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకరాజు మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ ద్వారా విద్యార్థులను చైతన్య పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## వృత్తి విద్యతో ఉజ్వల భవిష్యత్తు


స్పోర్ట్స్ కిట్లను అందచేస్తున్న రిటైర్డ్ ఐజి ఇక్బాల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** బాలికలు వృత్తి విద్య నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని విశ్రాంత రాయలసీమ ఐజి, మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శనివారం పసుపల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూ. 25వేల క్రీడా పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ విద్యార్థి క్రీడల్లో సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం బిక్యాంపు ప్రభుత్వ పాఠశాలలో సైతం ఆయన కుట్టు మిషన్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయమ్మ, మాజీ కార్పొరేటర్ సురేంద్రలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందుబాటులో అపారమైన వనరులు


రమణారావును సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో యంగ్ కామర్స్ వేదికగా యువ వాణిజ్య మనసులు అనే వినూత్న కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్‌కంట్యాక్స్ అధికారి రమణారావు, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రమణారావు మాట్లాడుతూ గురువులను గౌరవించే విద్యార్థులే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు. నేటి తరం విద్యార్థులకు అపారమైన వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆర్థిక రంగంలో విద్యార్థులకు అనంతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రగతి, ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ అమ్మాయిలు మానసికంగా శారీరకంగా దృడంగా ఉండాలని, నైపుణ్యాలే కాపాడతాయన్నారు. రమణారావును కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

## విద్యాంజలి పాఠశాలలకు సహకారం


హెచ్ఎంలకు అవగాహన కల్పిస్తున్న మండల విద్యాధికారి వెంకటేశ్వరనాయక్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని మండల విద్యాధికారులు వెంకటేశ్వర్‌నాయక్, మహేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పైన అవగాహన కార్యక్రమాన్ని ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేశారు. ప్రతి పాఠశాలకు మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో పాటు దాతలు సహకారం కూడా అవసరమన్నారు. మీ గ్రామ పరిధిలోని విద్యావేత్తలు, మేధావులు చాలా మంది ఉంటారని, వారికి విద్యాంజలి 2.0 పట్ల అవగాహన కల్పించి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించాలని హెచ్ఎంలకు మండల విద్యాధికారి వెంకటేశ్వరనాయక్ అవగాహన కల్పించారు. అదేవిధంగా జి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రగతిని వెలికి తీయాలని మండల విద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి హెచ్ఎంలను ఉద్దేశించి చెప్పారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న బీజేపి మండల అధ్యక్షులు దామోదర్‌నాయుడు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం చంద్రపల్లె ప్రాథమిక పాఠశాల, హుస్సేనాపురం హైస్కూల్‌లలో ప్యాపిలి మండల బీజేపి అధ్యక్షులు దామోదర్‌నాయుడు తనిఖీలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం దామోదర్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థులను నిర్వహకులు బాధ్యతతో నాణ్యమైన భోజనాన్ని అందించడాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇకపై మండలంలో వారంలో రెండు రోజులు ఏదో ఒక పాఠశాలలో తనిఖీలు చేస్తామని, నాణ్యత లోపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు.

## వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

◆ కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి


సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఎన్‌జిటి(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) నిర్దేశాల ప్రకారం వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి మున్సిపల్ కమీషనర్‌లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వ్యర్థాల నిర్వహణ, రీ సైక్లింగ్ ప్రక్రియల అంశాలపై కలెక్టర్ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు కమీషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీలలో రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సేకరించారు, సేకరించిన వ్యర్థాలలో ఎన్ని టన్నుల తడి, పొడి చెత్త ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డులలో పేరుకుపోయిన వ్యర్థాలను క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఫ్యామిలీ యూనిఫైడ్ సర్వేలో పురోగతి తీసుకుని రావాలని కలెక్టర్ కమీషనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమీషనర్, వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మిగనూరు, ఆదోని కమీషనర్లు గంగిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ క్లోనింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**


ఎస్పీ విక్రాంత్ పాటిల్

జిల్లాలో వాయిస్ క్లోనింగ్ ద్వారా జరిగే సైబర్ మోసాలు పెరుగు తున్నాయని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు. ఏఐ సాయంతో బంధువులు లేదా స్నేహితుల గొంతును క్లోన్ చేసి అత్యవసర సహాయం పేరుతో డబ్బులు అడిగే ఘటనలు జరుగుతున్నా యన్నారు. ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు వెంటనే డబ్బులు పంపకుండా, తెలిసిన నెంబర్ స్వయంగా ఫోన్ చేసి వివరాలు నిర్ధారించుకోవాలని సూచించారు.

## 'రెసోనెన్స్' విద్యాసంస్థల ప్రారంభం

◆ ఐఐటీ-జేఈఈ, నీట్ శిక్షణలో మేటి సంస్థ రాయలసీమకు విస్తరణ


జ్యోతి ప్రజ్వళన చేస్తున్న కెజే రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా గత 20ఏళ్లగా ఐఐటీ-జేఈఈ, నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న 'రెసోనెన్స్ విద్యాసంస్థ ఇప్పుడు తన సేవలను రాయలసీమకు విస్తరించింది. శనివారం కర్నూలులోని సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన క్యాంపస్‌ను కర్నూలు లోక్‌సభ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్, సినీనటుడు బ్రహ్మానందం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థమేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రారావు మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలోనే కర్నూలు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన, ఫలితాల ఆధారిత విద్యా విధానాన్ని అందిస్తామని తెలిపారు. 20వేల చ.అ విస్తీర్ణంలో అత్యాధునిక ఏసీ క్యాంపస్, సబ్జెక్టు నిపుణులైన అధ్యాపకులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంటాయని వివరించారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు డే స్కాలర్, రెసిడెన్షియల్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొనానరు. కెజేఆర్ విద్యాసంస్థల చైర్మన్ కేజేరెడ్డి మాట్లాడు తూ జాతీయ స్థాయి విద్యా విధానాలను స్థానిక విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీఠ వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. శనివారం 19వ వార్డులోని హోసన్న మందిర్‌రోడ్డులో రూ. 50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రహదారిని పరిశీలించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో వాకీటాకీ ద్వారా మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. అన్న క్యాంటీన్ల సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మెరుగైన సేవలు అందించాలి


సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** అన్నా క్యాంటీన్ల సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ప్రజలకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు ఎల్లప్పుడు కచ్చితంగా పాటించేలా నోడల్ అధికారులు పనిచేయాలని సూచించారు. క్యాంటీన్లలో అందించే ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భోజనం తయారీ నుంచి పంపిణీ వరకు అన్ని ప్రక్రియలను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా స్వచ్ఛత పనులు, తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## ఉత్తీర్ణత సాధించాలంటే క్రమశిక్షణతో చదువాలి


విద్యార్థినీలకు సూచనలిస్తున్న సిఐ వెంకటరామిరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై నాగార్జునలు అన్నారు. పట్టణంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాల నందు శనివారం ఏర్పాటు విద్యార్థినీలకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమంలో సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై నాగార్జునలు మాట్లాడుతూ విద్యార్థినీలు మంచి ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయులు తరగతి గదిలో చెప్పినవి పుస్తకాలలో వ్రాసుకొని, కష్టపడి క్రమశిక్షణతో చదవాలని, చదువు ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు, ఫోక్సో కేసులు, సైబర్ మోసాలు, మైనర్ల డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం, రోడ్డు ప్రమాదాల రక్షణపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అనంతరం డిపిఎంఓ రామచంద్రారెడ్డి స్పర్శ, కుష్టుపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. డిప్యూటి హెల్త్ ఎడ్యేకేషన్ అధికారి రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించాలంటే చదువును కొనసాగించాలని, వివాహ వయస్సు అమ్మాయిలకి 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలుపూర్తి కావాలన్నారు. అనంతరం క్యాన్సర్, క్షయ, సీజినల్ వ్యాధుల పైన, ఋతుక్రమం, పరిశుభ్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రియాంక, జయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్త రమాదేవి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 38వ వార్డు ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ఇళ్లు దగ్ధమైన ఘటన అత్యంత దురదృష్టకరమని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు. టీడీపీ వార్డు ఇన్‌చార్జి బుగ్గరాముడు ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి ఎన్ఎండి ఫిరోజ్ రూ.10వేల నగదును సాయంగా అందజేశారు. ఈప్రమాదంపై అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుని వస్తామని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో మహేశ్, లింగమయ్య, ప్రవీణ్, చౌడన్న, శేఖర్, కేశాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

## జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థినీలు ఎంపిక

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్:** జిల్లాస్థాయి కెరీర్ ఎగ్జిబిషన్‌లో భాగంగా మండల కేంద్రమైన దొర్నిపాడు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీలు సుజోష్న, సుమిత్ర, సిద్దికలు నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. చెన్నకేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థినీలను అభినందించారు. విద్యార్థినీలకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం జి. చెన్నకేశ్వరీ, ఒకేషనల్ ఉపాధ్యక్షుడు సాయికృష్ణ, ఇంచార్జి ఉపాధ్యాయులు రవి ప్రకాష్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.


విద్యార్థినీలకు బహుమతులు అందిస్తున్న హెచ్.ఎం చెన్నకేశ్వరీ

## విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సెల్‌ఫోన్‌ల కు దూరంగా ఉండి వారి కళ్లను రక్షించుకోవాలని ఆత్మకూరు కంటి వైద్యులు షేక్షావలి తెలిపారు. శనివారం మండలంలోని జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో గువ్వలకుంట్ల, కొత్తపల్లి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి వారికి కంటి అద్దాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులు ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యులు షేక్షావలి

## ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారంనాడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాల యంలో ప్రజల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తా మని హామి ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాల వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.


అర్జీలను స్వీకరిస్తున్న మంత్రి బి.సి

## ఛలో సేవాఘడ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి

**అవుకు, మేజర్‌న్యూస్:** ఛలో సేవాఘడ్ పోస్టర్‌ను శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు రాష్ట్ర టీడీపీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి వెంకట రమణా నాయక్ తెలిపారు. యావత్ భారతదేశంలోని బంజారాల జాతి కులదైవముగా భావించే శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు సేవాఘడ్ గుత్తి నందు ఈ నెల 14,15వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల కులదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఆ జాతి వారు భారీగా తరలి వెళ్లి తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ ఎస్టీసెల్ అధ్యక్షులు కృష్ణా నాయక్, అవుకు మండలం టీడీపీ క్లస్టర్ ఇంచార్జి అరుణ్‌నాయక్, రవి నాయక్, తిరుపతి నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి

- ఈనెల 23 నుంచి మార్చి 24వరకు పరీక్షలు
- జిల్లాలో 55 పరీక్షా కేంద్రాలు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, డీఆర్వో రామునాయక్, కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డీఐఓ శంకర్‌నాయక్, జిల్లా కార్మిక అధికార బషీరున్నీసా, సుంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 24వరకు జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయాలని ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటీ తహశీల్దార్లను కేటాయించాలని డీ ఆర్వోను ఆదేశించారు. జిల్లాలోని 55 పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 15,443మంది విద్యార్థులు, రెండో సంవత్సరం పరీక్షలకు 14,424మంది విద్యార్థులు హాజరు కానున్నారని మొత్తం 29,867మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను భద్రతతో పోస్టు కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు మాట్లాడుతూ ప్రశ్నా పత్రాల సెట్లు నెంబర్లు అందిన వెంటనే పోలీసు ఎస్కార్ట్‌తో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు తరలించే ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.


విద్యాశాఖాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

## పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.ఈ.ఓ

**చాగలమర్రి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో సమాజం భాగస్వామ్యం చేయడమే దివ్యాంజలి 2.0 లక్ష్యమని మండల విద్యాధికారి న్యామతుల్లా తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల హెచ్.ఎం విద్యా కమిటీ ఛైర్మెన్‌ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాలలో పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వపు విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు దాతల విరాళాలతో పాఠశాలలను అభివృద్ధి చేయాలని కోరారు. పాఠశాలలు అభివృద్ధి చెందితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా చేరతారన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్.ఎంలు, విద్యా కమిటీ ఛైర్మెన్‌లు, ప్రధానోపాధ్యాయులు జీవయ్య, శ్రీనివాసులు, మహబూబ్ బాష, సుబ్బారాయుడు, కాత్యాయని, విజయలక్ష్మి, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

- ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాను నాటుసారారహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే కర్నూలు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించడంతో తిరిగి నాటుసారా తయారు చేయకుండా పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, వారందరిని బైండోవర్ చేయాలన్నారు. నాటుసారా తయారీ మానేసిన వారందరికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పనపై దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న గంజాయి కేసుల్లో మేజిస్ట్రేట్ చేత ఇన్వెంటరీ దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ వేయాలని ఆదేశించారు. గంజాయి పెంపకం, నార్కోటిక్ డ్రగ్ సరఫరా అరికట్టేందుకు నిఘా ఉంచి, సమాచారం సేకరించి దాడులు చేయాలన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కమీ ష నర్ హనుమంతరావు, ఎక్సైజ్ అధికారి సుధీర్‌బాబు, నంద్యాల ఎక్సైజ్ అధికారులు రవికుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, రాముడు, నంద్యాల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి

## ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండండి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో లేదా 112కు సమాచారం ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పాఠశాల, కళాశా లల వద్ద ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న ఆకతాయిలకు పోలీస్ కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఆపదలు వచ్చిన 112, 100కు సమాచారం అందించాలని తెలిపారు.

# వైరస్ తెగుళ్ళపై రైతులకు అవగాహన

**కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ కే.రాఘవేంద్ర**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మిరప పంట సాగులో రైతులు ఎదుర్కుంటున్న సవాలైన రసం పీల్చే పురుగుల యాజమాన్యం, వైరస్ తెగుళ్ళపై రైతులకు కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ కే.రాఘవేంద్ర అవగాహన కల్పించారు. మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో శనివారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)వారి ఆధ్వర్యంలో రైతులకు శాస్త్రవేత్తల ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ కే.రాఘవేంద్ర మాట్లాడుతూ మిరప పంటకు సాగుకు అనువైన సమయంలోనే నాటుకోవాలని, అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు నాటుకోరాదని రైతులకు వివరించారు. పంటలు పూర్తి అయిన తరువాత ప్రతి రైతు లోతు దుక్కులు చేసుకోవాలని, వేరుశనగ పంటకు పూద దశలో ఎకరానికి 200 కేజీల చొప్పున జిప్సం తప్పనిసరిగా వాడాలని రైతులను కోరారు. ఉద్యాన పంటల్లో ముఖ్యంగా మిరప, అరటి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ ద్వారా ఎఫ్ఎంఎస్ పథకం కింద రైతులకు ఉచితంగా పంపిణీ చేసిన వేరుశనగ విశిష్ట(టీసీజీఎస్ 1694) రకము పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.అక్బర్‌భాషా, ఉద్యానవనాధికారి నరేష్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్‌భార్గవ్, సంధ్యారాణి, ఉదయ్, రైతుసేవా కేంద్రం సిబ్బంది తనూజ, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కెవికె బనవాసి శాస్త్రవేత్త డాక్టర్ కే.రాఘవేంద్ర

సూర్య



# 9నుంచి ఏపీపీఎస్సీ పరీక్షలు

◆ ఏడు కేంద్రాలలో పరీక్షలు రాయనున్న 9,958 మంది అభ్యర్థులు

◆ డీఆర్ఓ వెంకట నారాయణమ్మ



మాట్లాడుతున్న డీఆర్ఓ వెంకట నారాయణమ్మ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ వెంకట నారాయణమ్మ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మెయిన్స్, థానేదార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మెయిన్స్, థానేదార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-2 వ్రాత పరీక్షలను ఆఫ్ లైన్ విధానంలో ఓఎంఆర్ ఆధారితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాలలో మొత్తం 9,958మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, అభ్యర్థులకు కూర్చునే వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఏపిపిఎస్‌సి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో 08518-277305తో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరాముడు, తహశీల్దార్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

◆ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో రూ. 68లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు రాజముద్రతో మంజూరైన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి తన బొమ్మ వేయించుకుని పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారని, రీసర్వే ప్రక్రియలో జరిగిన తీవ్ర తప్పిదాలు, అవకతవకల కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. భూమి వివరాల్లో గందరగోళం ఏర్పడి రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేసి పంపిణీ చేస్తోందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వానికి బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సర్పంచ్ అయ్యస్వామి గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిని ఒకటి తర్వాత ఒకటిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగముని, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ, ఎంపిడిఓ నాగ అనసూయ, డిప్యూటీ తహశీల్దార్ సతీష్, ఏఓ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, మండల కన్వీనర్ నాగిరెడ్డి, విశ్వేశ్వర రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, సుధాకరయ్య, బుడ్డ బాష, పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు విజయుడు, ఖాజామియ్య, సర్కార్, పట్టేలా మోహన్, రాజన్న, గ్రామంలోని పలువురు టిడిపి నాయకులు, గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎంకు ఆహ్వానం



సీఎంకు చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం



మంత్రి నారాలోకేష్‌కి ఆహ్వానాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**భూ మండలానికి నాభి స్థానమైన శ్రీశైల క్షేత్రంలో ఈనెల 8 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు శనివారం అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం చైర్మన్ ఈవో, అర్చక స్వాములు, వేద పండితులు అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. సీఎంకు వేద ఆశీర్వచనలతో శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి లోకేష్ ఆహ్వానం :**

శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల క్షేత్రంలో జరగనున్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను క్యాంప్ కార్యాలయం నందు దేవస్థాన అధికారులు కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఉన్నారు.

**మహానంది బ్రహోత్సవాలకు ఆహ్వానం...**

**మహానంది, మేజర్‌న్యూస్ :**మహానంది పుణ్యక్షేత్రంలో ఈ నెల 13నుంచి జరిగే మహాశివ రాత్రి బ్రహోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆహ్వానాన్ని అందించారు. శనివారం విజయవాడలో ముఖ్యమంత్రి కార్యాలయంలో శ్రీశైలం నియోజవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ ఇవో శ్రీనివాసరెడ్డి, వేదపండితులు ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు బ్రహోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్రమోహన్‌కు బ్రహోత్సవాల ఆహ్వానాన్ని అందించారు. అనంతరం వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవదాని, హనుమంతు శర్మలు వేద మంత్రాలతో ముఖ్యమంత్రికి వేద ఆశీర్వాదం అందించారు. స్వామివారి జ్ఞాపికను అందించారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతీసిన

# జగన్‌ను ఉరి తీయాలి

◆ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** 2019నుంచి 2024వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, అలాంటి వ్యక్తిని ఉరితీయాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన ప్రతికలతో మాట్లాడుతూ భక్తులు ఎంతో పవిత్రంగా భావించే స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి భక్తుల విశ్వాసాన్ని జగన్ దెబ్బ తీశారని విమర్శించారు. లడ్డూ కల్తీపై సిఎం చంద్రబాబు చట్టపరమైన చర్యలు తీసుకుంటుంటే సిగ్గు లేకుండా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేవలం తిరుమలలోనే కాకుండా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంపై కూడా అపవిత్రతకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎంని కోరుతూ, జగన్ చేసిన తప్పుకు తిరుమలకు వెళ్లి స్వామి వారి ముందు క్షమాపణలు చెప్పుకోవాలని సూచించారు.

# బోలేరోను ఢీ కొన్న లారీ

**మహానంది, మేజర్‌న్యూస్ :**మహానంది మండల పరిధిలోని నంద్యాల- గిద్దలూరు రహదారిలో బోలేరోను లారీ ఢీ కొనగా బోలేరో వాహనం లోయలో పడింది. శనివారం బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన బోలేరో వాహనం వరిగడ్డి లోడుతో గిద్దలూరు వైపు వెళ్లుతూ మూత్ర విసర్జనకై వాహనాన్ని రోడ్డు సైడ్ అపారు. అదే సమయంలో వెనుక వైపు వస్తున్న లారీ ఢీ కోనడంతో బోలేరో వాహనం లోయలో పడిపోయింది. డ్రైవర్ సద్దాం వాహనం దిగి ఉండడంతో ప్రాణాపాయం నుండి తప్పిం చుకున్నారు. కేసు నమోదు చేసుకొని మహా నంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

# దేవాలయం, కిరాణం షాప్‌లో చోరీ



దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎండోమెంట్ అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొంతలపాడు గ్రామంలోని అంబా సహిత యాగంటి ఈశ్వర స్వామి దేవాలయం, అలాగే అదే గ్రామానికి చెందిన పురుషోత్తం కిరాణం షాప్‌లో దొంగలు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్‌లతో కలిసి ఆలయాన్ని పరిశీలించిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సునీల్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అదే గ్రామంలోని పురుషోత్తం కిరాణం షాప్‌లో జరిగిన దొంగతనంపై షాప్ యజమాని కూడా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేదల పాలిట కల్పతరువు ముఖ్యమంత్రి సహాయ నిధి

◆ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** పేదల పాలిట కల్ప తరువు లాంటింది ముఖ్యమంత్రి సహాయ నిధి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. శనివారంనాడు బనగానపల్లెలోని మంత్రి బి.సి క్యాంపు కార్యాలయంలో 65 మంది లబ్దిదారులకుగాను రూ. 9.20 లక్షల విలువైన చెక్కులను మంత్రి బి.సి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండత భరోసానిచ్చిందని అనారోగ్యం కారణంగా నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగులు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగ క్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. చెక్కులను అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, బి.సి జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.